





మన **భానుపురి**

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

సోమవారం 27 జూలై 2026   ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం   పేజీలు :- 2







# పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం





భానుపురి/సూర్యాపేట ప్రతినిధి

పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా ఎస్పి నరసింహ అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ, పట్టణంలోని ప్రముఖ డివైన్ టచ్ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పోలీసులకు ఉచిత లివర్ సంబంధ, రక్త సంబంధ వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పోలీసు సిబ్బందికి అత్యంత ఖరీదైన లివర్ ఫైబ్రోస్కాన్ పరీక్షలను ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నరసింహ అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డివైన్ టచ్ హాస్పటల్ డాక్టర్ విజయ మోహన్, సంధ్య మోహన్ డీఎస్పీలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సదుపాయాన్ని 200 మంది పోలీసు సిబ్బంది సద్వినియోగం చేసుకున్నారు. నిత్యం ప్రజా రక్షణలో అనుక్షణం పని చేస్తూ బిజీగా ఉంటూ పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నారని అన్నారు. పోలీసు సిబ్బంది మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలకు మరింత వేగంగా, సమర్థవంతంగా పోలీసు సేవలు అందించ గలరని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం కోసం అనుక్షణం కృషి చేస్తానని, అందులో భాగంగానే అత్యంత ఖరీదైన లివర్ ఫైబ్రోస్కాన్ పరీక్షలను ఉచితంగా చేయిస్తున్నట్లు తెలిపారు. మానవ శరీరంలో లివర్ అత్యంత ముఖ్యమైన అవయవమని, మంచి ఆహార అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం మన అందరి బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. ఉద్యోగం తో పాటుగా కుటుంబ సభ్యులతో గడపడం ముఖ్యం అన్నారు. ఎల్లప్పుడూ వ్యాయామం చేయడం, మంచి ఆహారం తీసుకోవడం వల్ల ఉత్సాహంగా ఉంటాం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తాం అని తెలిపారు. పోలీసుల కోసం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చిన డివైన్ టచ్ హాస్పటల్ యాజమాన్యానికి పోలీసు శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరసింహ చారి, సీఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, ఆర్ఎస్ఐలు సురేష్, సాయిరాం, కె. అశోక్, ఎం. అశోక్, రాజశేఖర్, అన్వర్, ఎస్ఐలు సందీప్, గోపి, అజయ్ పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.






# బుల్లెట్ అలైన్మెంట్ మార్చొద్దు.. పాత రూట్లోనే పట్టాలెక్కాలి

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి



శంషాబాద్ నుంచి నల్లగొండ, సూర్యాపేట మీదుగా చెన్నై వరకు ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ అలైన్మెంటను మార్చవద్దని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూట్ మారుస్తున్నారనే ప్రచారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధికి బుల్లెట్ ట్రైన్ ఎంతో కీలకమన్నారు. గతంలో ప్రకటించిన ప్లాన్ ప్రకారం శంషాబాద్ - చెన్నై బుల్లెట్ ట్రైన్ నల్లగొండ, సూర్యాపేట జిల్లాల మీదుగా వెళ్తుందని చెప్పడంతో ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. బుల్లెట్ ట్రైన్ అన్ని స్టేషన్లలో ఆగకపోయినా, జిల్లా కేంద్రాలకు అందు బాటులో ఉండటం వల్ల ఈ ఏరియా పారిశ్రామికంగా, ఆర్థికంగా ఎంతో ఎదిగే అవకాశం ఉంద న్నారు. కానీ, ఇప్పుడు పాత అలైన్మెంట్ మార్చి వేరే వైపు నుంచి తీసుకెళ్లే ప్రయత్నం చేయడం సరికాదని ఆయన మండిపడ్డారు.

**అందరం కలిసి పోరాడుదాం..**

బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని జగదీశ్ రెడ్డి కోరారు. ఇక్కడి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు తమ తమ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి, పాత పద్ధతిలోనే ట్రైన్ వచ్చేలా చూడాలన్నారు. ఈ ప్రాంత ప్రయోజ నాల కోసం తాము కూడా పూర్తి సహకారం అందిస్తా మని, అందరం కలిసి పాత రూట్లోనే బుల్లెట్ ట్రైన్ వచ్చేలా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట, నల్లగొండ జిల్లాలకు ఈ ప్రాజెక్టు ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు.

# పిల్లలమర్రి దేవాలయాలను సందర్శించిన ఇన్టాక్ కేంద్ర కమిటీ సభ్యులు మణికొండ వేదకుమార్

భానుపురి /సూర్యాపేట రూరల్



ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటజ్ కేంద్ర కమిటీ సభ్యులు మణికొండ వేదకుమార్ ఆదివారం నల్లగొండ జిల్లా సభ్యులు పెద్దిరెడ్డి గణేష్ తో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని పిల్లలమర్రి దేవాలయాలను సందర్శించారు.పిల్లలమర్రి గ్రామంలోని దాదాపు వెయ్యి సంవత్సరాల పురాతన దేవాలయాలు ఎరుకేశ్వర ఆలయం, త్రికూటేశ్వర ఆలయాలు అక్కడ ఉన్న చారిత్రిక ఆనవాళ్లు శాసనాలను పరిశీలించారు.జిల్లా సభ్యులు పెద్దిరెడ్డి గణేష్ అందించిన చరిత్ర వివరాలను అక్కడున్న శిల్ప సంపదతో సరిపోల్చి ముగ్ధులయ్యారు.త్వరలో పిల్లలమర్రి దేవాలయాల గురించి ఒక డాక్యుమెంటరీ ఫిల్మ్ నిర్మించి ఢిల్లీ సంస్థకు అందిస్తానని అన్నారు.తద్వారా కేంద్ర,రాష్ట్ర ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ద్వారా నిధులు సాధించి ఇటువంటి గొప్ప జాతీయ సంపదలను కాపాడి ముందు తరాలకు అందించవచ్చని చెప్పారు.అంతకు ముందు జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ వద్ద వేదకుమార్ కి ఇంటాక్ సభ్యులు భోనగిరి భాస్కర్,ధనంజయ తదితరులు ఘన స్వాగతం పలికారు.

# ప్రతి ఒక్కరూ యోగ ఆలవర్చుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండండి

భానుపురి/సూర్యాపేట టౌన్



నిత్యజీవితంలో ప్రతి మనిషి యోగా అలవర్చుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం నిర్వాహకులు, యోగా గురూజీ చాడపాపిరెడ్డి తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్ర కార్యాలయంలో 12వ వార్షికోత్సవ వేడుకలతో పాటు, గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరముల క్రితం సూర్యాపేటలో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఏర్పాటుచేసి ఎంతోమంది కి యోగా నేర్పి ఆరోగ్యవంతులుగా చేయడం జరిగిందన్నారు. గతంలో యోగా జ్ఞాన శక్తి కొరకు నేర్చుకొనే వారు అని,నేడు జ్ఞాన శక్తి తో పాటు ఆరోగ్య పరిక్షణకు యోగా అలవర్చుకుంటున్నారని తెలిపారు. పూర్వ కాలం లో యోగా ను శ్రీ మునులు, స్వామీజీలు ఆచరించే వారని తెలిపారు.పతంజలి గురూజీ యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసున్నారని,ప్రతి నిత్యం యోగా చేస్తే నిత్యం సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. గురు పౌర్ణమి నీ పురస్కరించుకొని యోగ సాధకులు గురువును ఘనంగా సన్మానించారు. పలువురు యోగ సాధకు లు తమ అనుభవాలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సంత్ నిరంకార్ సంస్థ నిర్వాహకురాలు కడారి సరళ వి లింగయ్య మల్లారెడ్డి, ముప్పారపు నాగేశ్వరరావు, గుండా రమేష్, నేతకాని వెంకన్న, సుధాకర్,సుదర్శన్ రెడ్డి, బాణాల శ్రీనివాస్, మమత,ధనలక్ష్మి జయలక్ష్మి,శ్రీదేవి,దివ్య మంజుల, గోరంట్ల శ్రీనివాస్, రవికుమార్, బాణాల శ్రీనివాస చారి ,శ్రీధర్, శైలజ, పాల్వాయి పద్మ, రజిత, సుజాత, మురళీకృష్ణ, వాసవి, పద్మ, శ్రీలత, సంధ్య శేషాచారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి వృత్తి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

కుమ్మరి వృత్తి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, కుమ్మరి కుటుంబాలకు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి మల్కాజిగిరి దయానంద కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుమ్మరి సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సూర్యాపేట జిల్లా హడక్ కమిటీ జిల్లా కన్వీనర్‌గా సలిగంటి శ్రీనివాస్, కో-కన్వీనర్లుగా మాసంపల్లి సైదులు, బడిషా రామారావు, కంభంపాటి మధు, మారపాక రాములను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంప్రదాయ కుమ్మరి వృత్తిని పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మట్టి కళాకారులకు ఆర్థిక సహాయం, ఆధునిక పరికరాలు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కుమ్మరి వృత్తిదారుల సంక్షేమం కోసం సంఘం ఐక్యంగా పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భానుపురి /సూర్యాపేట టౌన్



1982 విద్యా సంవత్సరానికి చెందిన యూపీఎస్ నంబర్-1 7 తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సూర్యాపేటలోని బాలాజీ గ్రాండ్‌లో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి దశ మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు నరసయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఎల్గూరి పాండు గౌడ్, కక్కిరేణి చంద్రశేఖర్, సుధాకర్, గోపి నాథ్, రాజశేఖర్, వీరయ్య, తల్లాడ ప్రవీణ్ కుమార్, వెంపటి నాగరాజు, స్వరూపరాణి, కాంతమ్మ, నవనీత, ముంతాజ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ రైన్ కొరకు జరిగే రాస్తారోకోను జయప్రదం చేయండి



భానుపురి/సూర్యాపేట టౌన్:

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధనకై జులై 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే భారీ రాస్తారోకోకు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, జిల్లా ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకి రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం జాతీయ రహదారి––65పై ఉన్న ప్రధాన వాణిజ్య పట్టణమని, తెలంగాణ––ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే ప్రజలకు కీలక రవాణా కేంద్రంగా నిలిచిందని పేర్కొన్నారు. వరి, పత్తి, ఎర్ర మిరప, జొన్న వంటి పంటల ఉత్పత్తి, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు, విద్యా మరియు పారిశ్రామిక సంస్థలతో సూర్యాపేట ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. గతంలో ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను చేర్చినప్పటికీ, ప్రస్తుతం పరిశీలిస్తున్న మూడో అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను తొలగించడం సూర్యాపేట జిల్లా ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. సూర్యాపేట జిల్లాలో గత 20 సంవత్సరాలుగా రైల్వే మార్గం కోసం పోరాటాలు కొనసాగుతున్నాయని అన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రాకుంటే సూర్యాపేట జిల్లా అందాకారంలోకి నెట్టబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా రైల్వే సౌకర్యం కోసం చిరకాలంగా సూర్యాపేట ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధనకై ఈనెల 27న అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలందరితో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రజానీకం, అన్ని వర్గాల ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులను, రాజకీయ పార్టీలను కలిసి చౌటుప్పల్ నుండి కోదాడ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, సూర్యాపేట ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించేల సిఫారసు చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులను, నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం



భానుపురి /సూర్యాపేట టౌన్

పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సరస్వతి స్కూల్ ఆవరణలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులు, ఎల్‌నీనో ప్రభావం, అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల వర్షపాతం తగ్గుతోందని, పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 60 నుంచి 70 మొక్కలను నాటగా, వాటి సంరక్షణ బాధ్యతను సరస్వతి స్కూల్ కరస్పాండెంట్ పర్వతం శ్రీధర్ స్వీకరించారు. ఈ సందర్భంగా 8వ తరగతి విద్యార్థిని తోట శ్రీనిధి మొక్కలపై అవగాహన కల్పించే పాటతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ సభ్యులు ముప్పారపు నరేందర్, డాక్టర్ తోట కిరణ్, మీలా మహదేవ్, ఉప్పల శ్రవణ్, వందనపు శ్రీదేవి, ముప్పారపు నాగేశ్వరరావు, దేవరశెట్టి నాగరాజు, సోమ హేమమాలిని, మిట్టపల్లి సువర్ణలక్ష్మి, మారం పవిత్ర, మన్మథ్ రెడ్డి, శ్యామ్, వెంకట్, అలేఖ్య, సురేందర్, దారం శ్రీనివాస్, రామచంద్రయ్య, సరస్వతి స్కూల్ కరస్పాండెంట్ పర్వతం శ్రీధర్, వైస్ చైర్మన్ గుండా రమేష్, నాగవల్లి ప్రభాకర్, కొత్త మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ద్రత నిండిన అక్షర దీపిక – మన అమ్మ జ్ఞాపకాలు




శీలం భద్రయ్య
నల్లగొండ, 9885838288

భానుపురి

"తల్లి లేకున్నా జగతిలో తనువు లేదు
తల్లి మాట కొత్తిడులన్ని తగ్గిపోవు
కడకు భగవంతుడైననో గర్భమందు
పుడితెనే గదా! యవతార పురుషుడగును"

మాతృత్వానికి మించిన మధురభావన, అమ్మకు మించిన దైవం ఈ సృష్టిలో మరొకటి లేదు. మన ఊపిరికి తనువు నుండి పురుడు పోసేది తల్లి. ఆమె లేకపోతే తనువు లేదు. భగవంతుడైనా తల్లి గర్భము నందే జన్మించాలి. సర్వాంతర్యామి తానుండలేని తావుకు రక్షణగా తల్లిని సృష్టించాడంటారు. అటువంటి అమ్మ మనకు వాత్సల్యమూర్తి. అమ్మతో కల్మషంలేని నిండైన జీవితమే బాల్యం. అమ్మతో ముడిపడిన బాల్య స్మృతులను "మన అమ్మ జ్ఞాపకాలు" పద్యాలుగా లింకశ్రీ (లింగాల కవితా శ్రీనివాస్) అందించారు. ఆనవాయితీగా, శారదా మాత, విఘ్నేశ్వర, శ్రీరామ స్తుతులతో పాటుగా కావ్యారంభంలో ఇష్టదేవతా స్తుతి,గురు వందనం, పితృ వందనం గా తల్లిదండ్రులకు ప్రణామాలర్పించాడు. లింకశ్రీ తల్లిదండ్రులు కీ.శే. లింగాల రాములమ్మ, రామస్వామి నామస్మరణను శ్రీరామ చంద్రుని నామమహిమతో ముడిపెడుతూ శ్రీరామ! నీ నామమే రామసామిగా/ గలుగ పావనుడు నాకిలన తండ్రి/ శ్రీరామ! నీ నామమే రాములమ్మగా/ గలుగ పావని నన్ను గన్న తల్లి..." అంటూ 'శ్రీరామ స్తుతి' చేశాడు. శారదా దేవిని ప్రార్థిస్తూ, బుద్ధి హంస నేనవ సూక్ష్మ బుద్ధినిమ్ము! ." అంటూ పద్యశక్తిని ఇవ్వమని వేడుకోవడంలో కవి యొక్క వినయశీలతను, సాహిత్య తపనను తెలియజేస్తుంది. ఈ కావ్యాన్ని తల్లికి అంకితం ఇచ్చాడు.

మన అమ్మ జ్ఞాపకాలు పద్యాలలో తల్లి లౌకిక స్మృతి, బాల్య స్మృతులు, సామాజికత, ఆధ్యాత్మికత కనిపిస్తుంది. కావ్యంలోని ప్రథమ భాగమైన పద్య సుమార్చన లో అమ్మను ప్రకృతిమాతగా, అన్నపూర్ణగా దర్శించాడు. ప్రాచీన, ఆధునిక కవులు సాధారణంగా అమ్మ గురించి, ఆమె పెట్టే గోరుముద్దల గురించి, రూప లావణ్యాన్ని వర్ణిస్తారు. లింకశ్రీ అమ్మ నిత్యం కట్టుకునే చీర 'పైట కొంగు' చుట్టూ అద్భుతమైన పద్యాన్ని అల్లాడు. చిన్నతనంలో అమ్మ కుర్చీగా, బండిగా, పాన్పుగా మారిపోయిందని, కోలాటం, దొంగా పోలీస్ ఆట, దోబూచులాట, కుంటుడు ఆట, ఉయ్యాల బస్తాట, ఉప్పు బేర, చెండు వంటి ఆటలను పద్యాల్లో పొందుపరిచిన తీరు పాఠకులను వారి వారి బాల్య జ్ఞాపకాలు గల పల్లెల్లోకి తీసుకెళ్తుంది. బాల్యంలో ఆడే ఆటల్లో గొప్ప నైతిక విలువలు, గెలుపు ఓటములను అర్థం చేసుకునే జీవననైపుణ్యాలున్నాయి. దొంగాపోలీసు ఆటలో సామాజిక స్థితి, కుంటుడు ఆట ద్వారా పిల్లలు దివ్యాంగుల పట్ల చూపాల్సిన సహానుభూతిని నేర్చుకుంటారు. ఈరోజుల్లో ఆటలంటే మొబైలు ఫోనులో ఆడేవనే పరిస్థితి వచ్చింది.

స్త్రీవాద రచయిత్రి జయప్రభలి – "పైటను తగలెయ్యాలలి ని కవిత్వీకరించింది. పిల్లలకు భయం వేస్తే దాక్కునే చోటు తల్లి చీర కొంగు. పసి హృదయంలోని సున్నితమైన బాల్య జ్ఞాపకాన్ని లింకశ్రీ అమ్మ పైటకొంగు విశిష్టతను వర్ణించిన తీరు అద్భుతం. పైటను వస్త్రంలా భావించలేము. పిల్లల ముక్కు, మూతి తుడిచే రుమాలుగా, ఎండ వానల నుండి కాపాడే గొడుగుగా, కంట్లో నలుసు పడితే కొంగును ముడిగా చేసి, నలిపి నోటితో వేడిగాలిని ఊది కంటిగాయాన్ని నయం చేసే పరికరంగా, పిల్లల కోసం చిల్లర డబ్బులు దాచి పెట్టుకునే బ్యాంకుగా ఉంటుందని నూతన భావనలతో లింకశ్రీ వర్ణించిన తీరు ప్రతి గుండెనూ హత్తుకుంటుంది.

వర్తమాన, సామాజిక స్పృహతో సమాజంలోని వికృత పోకడలపై కూడా బలమైన గళమెత్తారు. వృద్ధాప్యంలో కన్నవారిని భారంగా భావించి వృద్ధాశ్రమాల్లో వదిలేస్తున్న నేటి తరాన్ని కవి నిలదీసిన తీరు బాగుంది. తప్పు! వృద్ధాశ్రముల జోలి తగదు మనకు అని కావ్య ప్రారంభంలోనే హెచ్చరిస్తూ, తల్లిదండ్రులను పూజించడమే మానవత్వపు పరమార్థమని చాటి చెప్పారు.

కావ్య ద్వితీయ భాగం కవి ఆత్మకథాత్మక లోతును ఆవిష్కరిస్తుంది. ఈ భాగం పాడుకోవడానికి వీలైన సులభ శైలి గేయాలతో సాగింది. కరుణశ్రీ రాసిన కుంతీకుమారి పద్యాలలో కనిపించే సహజ ఆర్ద్రత, సరళ శైలి లింకశ్రీ పద్యాలలో కనిపిస్తుంది. లింకశ్రీ అమ్మను ఆకాశంలో ఉండే దేవతగా మార్చేయకుండా, మన కళ్లముందు తిరిగే సామాన్య, నిస్సహాయ గ్రామీణ తల్లిగా... ఆమె పడే రోజువారీ కష్టాలను, అమాయకత్వాన్ని ఉన్నదున్నట్లుగా వాస్తవిక కవిత్వ శైలితో చిత్రించాడు. చేతిలో చిల్లిగవ్వ లేని పేదరికంలో, కొడుకు చదువు ఆగిపోవద్దని స్కూలు సారు కాళ్ళావేళ్ళా పడి తల్లి కన్నీరు కార్చి, 'టీసీ' తీసుకున్న వృత్తాంతం అత్యంత హృదయవిదారకం. ఆ తల్లి కన్నీరే తనను ఈరోజు చదివించి, ఉపాధ్యాయునిగా నిలిపిందని కవి చాటుకున్న కృతజ్ఞతాభావం ఎందరికో ఆదర్శం.

కావ్య ప్రధాన వస్తువు అమ్మ. ఇందులో ప్రధానంగా వాత్సల్య రసం, కరుణ రసం పోషించబడ్డాయి. బాల్యంలో తల్లి చూపిన అనురాగం, లాలన, ఆలనా పాలనలను గుర్తుచేసుకునే ఘట్టాలలో వాత్సల్యం ఉట్టిపడితే, వృద్ధాప్యంలో తల్లిదండ్రులను అనాథలుగా వదిలేస్తున్న నేటి సమాజ వికృత రూపాన్ని వర్ణించే చోట కరుణ రసంతో పాటు సమాజం పట్ల జుగుప్స, క్రోధం వ్యక్తమవుతాయి. సంప్రదాయ ఛందస్సుపై లింకశ్రీకున్న పట్టు, ఆధునిక భావాలను ఆయా ఛందస్సులలో ఇమిడ్చిన తీరు బాగుంది. శాస్త్రీయ ఛందో నియమాలను పాటిస్తూనే.. ఎక్కడా క్లిష్టత లేకుండా, సామాన్యుడికి సైతం అర్థమయ్యేలా సరళమైన శైలిలో పద్యాలను నడిపాడు. సీస పద్యాలనే గాక, ఉత్పలమాల, చంపకమాల, శార్దూలం, మత్తేభం వంటి ప్రసిద్ధ వృత్త పద్యాలను విస్తృతంగా ఉపయోగించాడు. పద్యం చదువుతుంటే ఎక్కడా విరుపులు లేకుండా, గంగా ప్రవాహంలా సాగిపోతుంది. సాధారణ వృత్తాలే కాక, ఆధునిక కవులు పెద్దగా జోలికి వెళ్ళని మత్తకోకిల, పంచ చామరం వంటి కొన్ని విశిష్ట ఛందోరీతులను కవి ఇందులో స్పృశించడం విశేషం. పంచచామర వృత్తానికి ఉండే సహజ ఉత్సాహ భరిత నడక "తాండవ లయ" మాతృభక్తిని మరింత ఉద్వేగభరితంగా మార్చింది. తల్లి త్యాగాన్ని, రక్తాన్ని పాలగా మార్చే ప్రక్రియను మత్తకోకిల వృత్తంలో ఇమిడ్చారు. ఈ పద్యం వినేవారికి కోకిల గానం లాంటి అనుభూతినిస్తుంది. తెలుగు పద్యానికి ప్రాణ సమానమైనవి యతి, ప్రాసలు. లింకశ్రీ నియమ బద్ధమైన ప్రాస నియమాలను పాటించాడు. ప్రాస కోసం ఎక్కడా అన్వయ క్లిష్టతను తెచ్చిపెట్టలేదు. సహజ సిద్ధమైన పదాలతోనే ప్రాసలను కూర్చాడు.


కావ్యంలో ద్వితీయ భాగం అంతా గేయ సుమార్చన మరియు గేయ అష్టకమ్ లతో సాగింది. పద్యం నడవడిక ఒక ఎత్తయితే, పాడుకోవడానికి వీలుగా ఉండే గేయ రూపాలు మరొక ఎత్తు. ప్రతి గేయానికి అందమైన పల్లవిని, దానికి అనుగుణమైన చరణాలను కూర్చారు.

అమ్మే ఆత్మీయ బంధం / అమ్మే అనురాగ గంధం . జానపద లయ – లాలిపాటల శైలిలో జో జగన్నుత మాత .. జో జన్మదాతా..జో కరుణ రసధారిణీ ధరణి పైన అంటూ సాగే చరణాలు ప్రాచీన లాలిపాటల శైలిని, మాతృత్వపు లయను తలపిస్తాయి. కవి కేవలం పండితుల కోసమే కాక, సామాన్య స్త్రీలు కూడా పాడుకునేలా మాత్రా ఛందస్సును అద్భుతంగా మలిచారు. లింకశ్రీ భాష సరళ గ్రాంథిక, వ్యావహారికాల సుందర కలబోత. ఎక్కడా నిఘంటువు వెతుక్కోవాల్సిన పని లేకుండా భావం నేరుగా గుండెకు హత్తుకుంటుంది. బాల్య జ్ఞాపకాలను వర్ణించేటప్పుడు వాడిన అచ్చమైన తెలుగు పదాలు కావ్యాన్ని సజీవంగా నిలిపాయి. పిల్లల ముద్దు పలుకులైన చుచ్చ (నీరు), ఆమంటు (అన్నం) వంటి పదాలను, గ్రామీణ క్రీడలను పద్యాలలో వాడటం ద్వారా కావ్యం ఆత్మీయతను సంతరించుకుంది. 'దొంగ పోలీసాట', 'దోబూచులాట', 'ఉయ్యాల బస్తాట', 'ఉప్పు బేర ఆట' వంటి పద్యాల్లో పొందుపరచడం ద్వారా నాటి పల్లెటూరి వాతావరణాన్ని మనకళ్ళముందు ఉంచారు.

కవిత్వంలో భావాన్ని ఉద్దీపన చేయడానికి అలంకారాలు ఎంతగానో దోహదపడ్డాయి. పద్యాలలో రూపక, ఉపమా, ఛేకానుప్రాస, వృత్యానుప్రాస, ముక్తపదగ్రస్తము అర్థశబ్దాలంకార వైభవం కనిపిస్తుంది. భాష సరళంగా ఉన్నా, భావం గంభీరంగా ఉండడం, సమాజ హితాన్ని కోరే సందేశం అంతర్లీనంగా సాగడం ఈ కావ్య నిర్మాణ విశిష్టత. ప్రతి ఇంటా చదవాల్సిన, దాచుకోవాల్సిన, నేటి తరానికి సంస్కారాన్ని నేర్పే అద్భుత సాహిత్య సృష్టి ఈ లిమన అమ్మ జ్ఞాపకాలు అని చెప్పవచ్చు.భావ తీవ్రత, మాతృభక్తి అద్భుతంగా ఉన్నప్పటికీ, సాంకేతిక పద్య నిర్మాణ ఛందో–వ్యాకరణ కోణంలో పరిశీలిస్తే కొన్ని లోపాలు కనిపిస్తాయి.

గణాల కూర్పు కోసమో, ప్రాస కోసమో కొన్ని చోట్ల సంధి నియమాలను కవి ఐచ్ఛికంగా వాడేశాడు. ఉదాహరణకు మొదటి పేజీలోనే అమ్మ నీ గుణసంపదీ యవనినంత అన్న చోట 'గుణసంపద ం ఈ ం అవనినంత' అనే పదాల కూర్పులో గ్రాంథిక అన్వయ క్లిష్టత ఏర్పడింది. పద్యంలో నడక పల్చబడితే దానిని "శిథిల బంధం" అంటారు. పద్య గణం కోసం బలవంతంగా విరిచినట్లు "అమ్మని పేరిడ యందము గాదే!", "భార్యగ యిలపై దేవుడి శాపం" వంటి వాటిలో లయ కంటే గద్య రూపానికి విరుపులు పెట్టినట్లుగా సాగింది. దీనివల్ల పద్యానికి ఉండాల్సిన సహజమైన శబ్ద గాంభీర్యం కోల్పోతుంది. సాంప్రదాయ ఛందస్సు వృత్తాలలో పద్యం రాసేటప్పుడు కావ్య భాషా గౌరవాన్ని పాటించాలి. కానీ కవి పద్యాలలో "సారు", "సీన!", "రామసామి", "చిల్లిగవ్వ" వంటి పూర్తి వ్యావహారిక, గిరిజన లేదా గ్రామీణ పదాలను వాడేశాడు. ఇవి పద్యాల నడకలో ఇమడక 'గ్రామ్య దోషం'గా కనిపిస్తాయి. లింకశ్రీ గారి పద్య అల్లికలో అక్కడక్కడా వ్యాకరణ, పద ప్రయోగ లోపాలు ఉన్నప్పటికీ... కవి హృదయంలోని నిష్కల్మషమైన ఆవేదన, అమ్మపై ఉన్న అపారమైన ప్రేమ ఆ లోపాలను అధిగమించి పాఠకుడి గుండెను తాకుతాయి.

సంప్రదాయ పద్యాల నడకలో ప్రౌఢత్వాన్ని, ఆధునిక గేయాల కూర్పులో జానపద లయను ఏకకాలంలో సాధిస్తూ, కవి లింకశ్రీ అమ్మ రుణం తీర్చుకునేందుకు చేసిన ఈ ప్రయత్నం అభినందనీయం. సమాజంలో మాతృభక్తిని, నైతిక విలువల చైతన్యాన్ని పెంచే ఈ మన అమ్మ జ్ఞాపకాలు– పద్య కావ్యం ప్రతి ఒక్కరి ఇంటా, మనసులోనూ దాచుకోదగ్గ గ్రంథం. కవి లింకశ్రీ గారి కలం నుండి మరెన్నో ఇటువంటి సత్కావ్యాలు వెలువడాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ, ఈ పద్యకావ్యానికి నా అక్షర స్వాగతం పలుకుతున్నాను!



**పుస్తకం పేజీలు 108 ,**
**ధర: ? 150/-**
**ఆఫర్ ధర: ? 100/-**
**ప్రతులకు,**
**వివరాలకు: చరవాణి:**
**9618104961.**

# బుల్లెట్ ట్రైన్ సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి




భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధన కు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ వుర రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దల చెరువు కట్ట( మినీ ట్యాంక్ బండ్ ) దగ్గర వాకర్స్ తో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సూర్యాపేట వంటి ప్రధాన వాణిజ్య, విద్యా, పారిశ్రామిక కేంద్రాన్ని బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ నుంచి తొలగించడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా సూర్యాపేటకు రైల్వే సౌకర్యం వస్తుందని చెబుతున్నప్పటికీ ఇప్పటికీ ఆ కల నెరవేరలేదన్నారు. తాజాగా ప్రతిపాదిత మూడో అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను పక్కన పెట్టడం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛను దెబ్బతీసిందని పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణానికి ఉన్న వాణిజ్య ప్రాధాన్యం, జనాభా, విద్యా సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, రైస్ మిల్లులు మరియు జాతీయ రహదారి 65పై ఉన్న వ్యూహాత్మక స్థానాన్ని దృష్టిలో ఉంచుకొని బుల్లెట్ ట్రైన్ మార్గంలో సూర్యాపేటను తప్పనిసరిగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం దశలవారీగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకువచ్చి సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధిస్తామని అన్నారు. అవసరమైతే ప్రజాభిప్రాయ సేకరణ, ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనపురి కాలనీ వద్ద జరిగే రాస్తారోకోలు సూర్యాపేట ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకి రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, డాక్టర్ రమేష్ చంద్ర,పూర్వ విద్యార్థుల కన్వీనర్ భయ్యా మల్లికార్జున్ యాదవ్, వాకర్స్ యూనియన్ నాయకులు మండల రెడ్డి వెంకట్ రెడ్డి, షేక్ జహంగీర్, నాగేశ్వరరావు, నల్లపాటిఅప్పారావు, కక్కిరేణి సత్యనారాయణ, గుణగంటి రాంబాబు, నరేంద్రుని విద్యాసాగర్, ఆవుల నాగరాజు, గుండాల సందీప్, వెంకట్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా ఎస్పీ కె, నరసింహ



భానుపురి /సూర్యాపేట రూరల్

సేవా దృక్పథంతో పేదలకు ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కె,నరసింహ అన్నారు. ఆదివారం కొహెన్స్ ఆధ్వర్యంలో, శ్రీహాన్ హాస్పిటల్ సౌజన్యంతో పట్టణంలోని భరోసా కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకట రమణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించవచ్చని సూచించారు. శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని వచ్చిన వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు, వృద్ధులు, యువత, ఇతర స్థానికులు శిబిరానికి హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి,ఐదో వార్డు కౌన్సిలర్ ధరావత్ విజయ, కొహెన్స్ యూనిట్ హెడ్ వెంకట్ రెడ్డి, ఈ హెచ్ ఎస్ హెడ్ రమణా రెడ్డి, క్యూఎ హెడ్ రాకేష్ పురోహిత్, పిఆర్ సైదులు, హెచ్ ఆర్ టీం బాణోతు కృష్ణ, మహేష్, వలీ, నీలకంఠ రావు, నాగరాజు, భరోసా ఎస్సై మౌనిక, ఎఎస్సై సైదాబీ, వనజ, ప్రమీల, షీ టీం ఎస్సై నీలిమ, జ్యోతి, రాజేందర్ రెడ్డి, యాదగిరి, కవిత, ఉమా, సిబ్బంది పాల్గొన్నారు.

# గౌడ్ వృత్తికి రక్షణ కల్పించాలి



భానుపురి /సూర్యాపేట టౌన్

గౌడ్ వృత్తికి రక్షణ కల్పించి, గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరశు రాం కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గిలకత్తుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ్ కులస్తులకు రావాల్సిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. గౌడ్ కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గీత కార్మికుల జీవనోపాధికి భరోసా కల్పించే చర్యలు చేపట్టాలని అన్నారు. తాటి చెట్లపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడిన గీత కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు, ఆర్థిక సహాయం అందించాలని, గీత కార్మికులకు గృహ స్థలాలు, ఇళ్ల వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కుర్ర పరశురామ్ గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పులుసు వెంకన్న గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడాల రాజేష్ గౌడ్, కర్బ్యాజా తిరుపతి గౌడ్, జూలం అంజయ్య గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య గౌడ్, సూర్యాపేట జిల్లా డాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తంధరపల్లి రాము గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బైరు శ్రీనివాస్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి గౌడ్, రాష్ట్ర సాంస్కృతిక విభాగ ఉపాధ్యక్షుడు బండకాడి గణేష్ గౌడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మండవ ఉపేందర్ గౌడ్, హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు వల్లపు దాసు సైదులు గౌడ్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు గుండగని సుదర్శన్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు శీలం కనక మహాలక్ష్మి గౌడ్, నల్గొండ జిల్లా అధ్యక్షురాలు వంగల సుమలత గౌడ్, మహబూబా బాద్ జిల్లా అధ్యక్షుడు బాసంపల్లి నరేష్ గౌడ్, జనగామ జిల్లా అధ్యక్షుడు మాచర్ల రమేష్ గౌడ్, యాదాద్రి జిల్లా అధ్యక్షురాలు సత్యశ్రీ, గాయకులు ఎర్ర అనుదీప్, చెరుకు శైలేందర్, కందుకూరి శ్రీకాంత్, జిల్లపల్లి నరేష్, వీరబాబు, సలీం తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిత్య జీవితంలో యోగా అంతర్భాగం అయ్యింది









భానుపురి/ సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి యోగాసన క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించారు. క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించే ఈ కార్యక్రమంలో వివిధ వయసుల, పాఠశాలలకు చెందిన యోగాసన క్రీడాకారులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డిఓ శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొల్లు మధుసూదన్ రావు,నాగేశ్వర్ రావు ల తో కలిసి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా మెడల్స్, సర్టిఫికెట్స్ ను అందచేశారు.బాలికల విభాగంలో సబ్-జూనియర్ (10--14 ఏళ్లు): 16 మంది,జూనియర్ (14--18 ఏళ్లు): 1 - సీనియర్ బి విభాగంలో (35--45 ఏళ్లు): 4 మంది మొత్తం బాలికలు 21 మంది పాల్గొన్న గా బాలుర విభాగంలో సబ్-జూనియర్ (10--14 ఏళ్లు) 26 మంది జూనియర్ (14--18 ఏళ్లు) 4 మంది,సీనియర్ ఏ విభాగంలో (18--28 ఏళ్లు): 1 వ్యక్తి,సీనియర్ ఏ విభాగంలో (28--35 ఏళ్లు) 1 వ్యక్తి సీనియర్ బి (35--45 ఏళ్లు) 4 మంది,సీనియర్ సి (45--55 ఏళ్లు) 1 వ్యక్తి,మొత్తం బాలురు 37 మంది పాల్గొన్నవారు. ఈ పోటీలలో పథకాలు సాధించిన క్రీడాకారులు త్వరలో రాష్ట్ర స్థాయిలో జరుగబోయే పోటీలలో సూర్యాపేట జిల్లా పక్షాన పాల్గొంటారని అసోసియేషన్ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గూడూరు నాగేశ్వర్ రావు లుతెలిపారు. ఈ కార్యక్రమం లో కమిటీ బాధ్యులు పగిల్ల సైదులు,రంగారావు,నవీన్, చంద్రశేఖర్, ఉప్పలయ్య, బానుప్రకాష్, శ్రీనివాస్ రావు, వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు, క్రీడాకారుల తల్లిదండ్రులు జిల్లా నలుమూలలనుండి పాల్గొన్నారు.

# జగన్నాథ రథయాత్ర చేసిన నిర్వాహకుల అభినందన సభ





భానుపురి /సూర్యాపేట కల్చరల్

సూర్యాపేట పట్టణంలోని గీత మందిరం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్రను విజయవంతం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞతా సమావేశానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రథయాత్ర విజయవంతానికి కృషి చేసిన నిర్వాహకులు, భక్తులు, స్వచ్ఛంద సేవకులను వారు అభినందించారు. భక్తి, ఐక్యత, సామాజిక సేవా భావాన్ని పెంపొందించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

